

## కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బాల్క సుమన్

-నిరుపేద విద్యార్థి కుటుంబాన్ని ఆదుకోవాలి

మిగతా 5లో...

ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
సోమవారం 30-3-2026 పేజీలు : 9



## మా రూటే సపరేటు!

కండువాల మార్పు మాములే




**మంచిర్యాలరూరల్ మార్చి29(ప్రజాజ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు తొలిసారిగా నిర్వహించిన సందర్భంలో ప్రజలు వివిధ రాజకీయ పార్టీలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించారు.కార్పొరేషన్లోని 60డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ 44 మంది,బీఆర్ఎస్ పార్టీ తరపున 08మంది,బీజేపీ పార్టీకి 5 గురు,ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్కు 02 స్థానాలు, జనసేన పార్టీకి చెందిన 01కార్పొరేటర్ ఎన్నికయ్యారు.ఈ ఫలితాలు ప్రజలు ఒక్క పార్టీకి కాకుండా విభిన్న పార్టీలకు అవకాశం ఇస్తూ సమతుల్య రాజకీయ వ్యవస్థను కోరుకున్నారనే సంకేతంగా భావించబడ్డాయి. మిగతా 5లో...

# సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు

### కేంద్రం జోక్యంతో ముదిరిన వివాదం

### పదవీకాలం ముగిసినా అనిశ్చితి తగ్గుతున్న ఓటర్లు కొత్త ఆందోళన





**మంచిర్యాల, మార్చి 28 (ప్రజా జ్యోతి):** సింగరేణి కార్మిక రాజకీయాలు ప్రస్తుతం అత్యంత కీలక దశలోకి ప్రవేశించాయి. ఒకవైపు గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలపై కేంద్ర కార్మిక శాఖ జోక్యం పెరుగుతుండగా, మరోవైపు యూనియన్ల మధ్య విభేదాలు, పదవీకాల వివాదం, తగ్గుతున్న కార్మికుల సంఖ్య--శ్రీశ్రీ కలిసి పరిస్థితిని మరింత సంక్లిష్టంగా మార్చుతున్నాయి. ఎన్నికలు వెంటనే జరుగుతాయా. లేక వివాదాల మధ్య మరింత ఆలస్యం అవుతాయా. అన్నది కార్మిక వర్గాల్లో ఉత్కంఠను రేకెత్తిస్తోంది.కేంద్ర జోక్యం... ఎన్నికలపై వేడి పెంపుసింగరేణి ట్రేడ్ యూనియన్ ఎన్నికలపై పలు కార్మిక సంఘాలు ఫిర్యాదులు చేయడంతో కేంద్ర కార్మిక ఉ ఉపాధి మంత్రిత్వ శాఖ రంగంలోకి దిగింది.

మిగతా 2లో...

**మంచిర్యాల, 29,మార్చి (ప్రజా జ్యోతి):** మంచిర్యాల నగర పాలక సంస్థలో కో-ఆప్షన్ సభ్యుల ఎన్నికలకు సంబంధించి ముఖ్యమైన ప్రకటనను కమిషనర్ జి. అన్వేష్ విడుదల చేశారు. తెలంగాణ మున్సిపాలిటీస్ కో-ఆప్షన్ మెంబర్ నిబంధనలు-2020 ప్రకారం ఈ ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

మిగతా 4లో...



## కో -ఆప్షన్ సభ్యుల ఎన్నికలకు దరఖాస్తులు ఆహ్వానం..

- మంచిర్యాల నగరపాలక సంస్థ కమిషనర్ జి. అన్వేష్
- ప్రత్యేక నిబంధనల ప్రకారం ఎంపికలు - అర్హతల వివరాలు విడుదల

# సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు

**కేంద్రం జోక్యంతో ముదిరిన వివాదం**

**పదవీకాలం ముగిసినా అనిశ్చితి తగ్గుతున్న ఓటర్లు కొత్త ఆందోళన**



**మంచిర్యాల, మార్చి 28 (ప్రజా జ్యోతి):**
సింగరేణి కార్మిక రాజకీయాలు ప్రస్తుతం అత్యంత కీలక దశలోకి ప్రవేశించాయి. ఒకవైపు గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలపై కేంద్ర కార్మిక శాఖ జోక్యం పెరుగుతుండగా, మరోవైపు యూనియన్ల మధ్య విభేదాలు, పదవీకాల వివాదం, తగ్గుతున్న కార్మికుల సంఖ్య---ఖశ్రీశ్రీ కలిసి పరిస్థితిని మరింత సంక్లిష్టంగా మార్చుతున్నాయి. ఎన్నికలు వెంటనే జరుగుతాయా. లేక వివాదాల మధ్య మరింత ఆలస్యం అవుతాయా. అన్నది కార్మిక వర్గాల్లో ఉత్కంఠను రేకెత్తిస్తోంది.కేంద్ర జోక్యం... ఎన్నికలపై వేడి పెంపుసింగరేణి ట్రేడ్ యూనియన్ ఎన్నికలపై పలు కార్మిక సంఘాలు ఫిర్యాదులు చేయడంతో కేంద్ర కార్మిక ఉ ఉపాధి మంత్రిత్వ శాఖ రంగంలోకి దిగింది. హైదరాబాద్‌లోని డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ కార్యాలయం సింగరేణి యాజమాన్యానికి లేఖ రాసి, ఎన్నికల ప్రక్రియపై 10 రోజుల్లోపు సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించింది.ఈ పరిణామం ఎన్నికల నిర్వహణపై కేంద్రం సీరియస్‌గా ఉన్నట్టు స్పష్టం చేస్తోంది.1998 నుంచి కొనసాగుతున్న ఎన్నికల పరంపరసింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు 1998 సెప్టెంబర్‌లో తొలిసారిగా నిర్వహించబడ్డాయి. ఆ ఎన్నికల్లో 1,08,212 మంది కార్మికులు ఓటు హక్కు వినియోగించారు.అనంతరం 2001 ఫిబ్రవరిలో 1,03,904 మంది, 2003 మేలో 93,470 మంది ఓటేశారు.2007 మేలో ఈ సంఖ్య 75,376కు పడిపోగా, 2012 జూన్‌లో 63,827, 2017 అక్టోబర్‌లో 52,217 మందికి తగ్గింది.తాజాగా 2023 డిసెంబర్ 27న జరిగిన ఏడోసారి ఎన్నికల నాటికి ఓటర్ల సంఖ్య గణనీయంగా తగ్గి సుమారు 39,600 మందికి చేరుకుంది.ఎన్నికల పరంపర నిరంతరంగా కొనసాగుతున్నప్పటికీ, ఓటర్ల సంఖ్యలో ఈ క్షీణత సంస్థలో ఉద్యోగాల తగ్గుదలకు స్పష్టమైన సూచికగా మారింది.2023 తర్వాత... పదవీకాల వివాదం కేంద్రంగా2023 డిసెంబర్ ఎన్నికల్లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) గుర్తింపు సంఘంగా, సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ (ఐఎన్‌టీయూసీ) ప్రాతినిధ్య సంఘంగా గెలిచాయి.నియమాల ప్రకారం వీటి పదవీకాలం రెండేళ్లే కాగా, 2025 డిసెంబర్‌తో గడువు ముగిసినట్లే.అయితే గుర్తింపు పత్రాలు ఆలస్యంగా జారీ కావడంతో తమ పదవీకాలం ఇంకా కొనసాగుతోందని ఈ సంఘాలు వాదిస్తున్నాయి. దీంతో అసలు పదవీకాలం రెండేళ్లా. లేక నాలుగేళ్లా. అన్న అంశం వివాదాస్పదంగా మారి ఎన్నికల నిర్వహణకు ప్రధాన అడ్డంకిగా మారింది.యూనియన్ల ఒత్తిడి... నిరసనలు ఉధృతిటీబీజీకేఎస్, హెచ్ఎంఎస్, బీఎంఎస్, సీఐటీయూ, టీఎన్‌టీయూసీ తదితర కార్మిక సంఘాలు వెంటనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాయి.ప్రాంతీయ కార్మిక కమిషనర్‌ను కలిసి ఫిర్యాదులు చేయడంతో పాటు, యాజమాన్య చర్చల్లో తమకూ అవకాశం కల్పించాలని కోరుతున్నాయి.ప్రత్యేకంగా బీఆర్ఎస్ అనుబంధ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) సింగరేణి వ్యాప్తంగా గనులు, విభాగాల వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసనలు, ధర్నాలు నిర్వహిస్తూ ఎన్నికల డిమాండ్‌ను ఉధృతం చేసింది.కోర్టు దిశగా అడుగులా. రాజకీయ కోణం కూడాప్రస్తుతం గుర్తింపు సంఘంగా కొనసాగుతున్న ఏఐటీయూసీ మాత్రం ఎన్నికలు వెంటనే అవసరం లేదని భావిస్తోంది. ఒకవేళ యాజమాన్యం ఎన్నికల ప్రక్రియను ముందుకు తీసుకెళ్తే, న్యాయస్థానాన్ని ఆశ్రయించే అవకాశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు సమాచారం. దీంతో ఈ వ్యవహారం కోర్టు ముంగిటికి వెళ్లే సూచనలు కనిపిస్తున్నాయి.ఇదిలా ఉండగా, గతంలో ఈ వ్యవహారంలో కీలకంగా ఉన్న కల్వకుంట్ల కవిత ప్రస్తుతం హెచ్ఎంఎస్‌తో అనుబంధంగా ఉన్నప్పటికీ, ఈ అంశంపై ఆమె మౌనం పాటించడం కూడా చర్చనీయాంశమైంది.ప్రభుత్వం నిర్ణయం కీలకం... ముందున్న దారి ఏంటిఎన్నికల నిర్వహణపై తుది నిర్ణయం సింగరేణి యాజమాన్యం తీసుకోవాల్సి ఉన్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వ వైఖరి అత్యంత కీలకంగా మారింది. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ఈ అంశంపై ఎలా స్పందిస్తుందో అన్నది ఆసక్తికరంగా మారింది.మొత్తానికి... తగ్గుతున్న కార్మికులు, పెరుగుతున్న వివాదాలుఒకవైపు కార్మికుల సంఖ్య క్రమంగా తగ్గిపోతుండటం, మరోవైపు యూనియన్ల మధ్య విభేదాలు, కేంద్ర జోక్యం, పదవీకాల వివాదం---ఖశ్రీశ్రీ కలిసి సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలను అత్యంత సంక్లిష్ట అంశంగా మార్చాయి.ఎన్నికలు వెంటనే జరుగుతాయా. కోర్టు అడ్డుకుంటుందా. లేక మరింత ఆలస్యం అవుతాయా. అన్న ప్రశ్నలకు సమాధానాలు రానున్న రోజుల్లో వెలుగులోకి రానున్నాయి. కార్మిక వర్గాలు మాత్రం ఈ పరిణామాలను తీవ్ర ఆసక్తితో గమనిస్తున్నాయి.





# రామగుండం కమిషనరేట్ పరిధిలో జాతీయ మెగా లోక్ అదాలత్

**-మొత్తం 8,120 కేసులకు పరిష్కారం**

**-84 సైబర్ క్రైమ్ కేసుల్లో బాధితులకు నగదు అందజేత**

**-రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**మంచిర్యాల, 29 మార్చి (ప్రజా జ్యోతి):**
రామగుండం కమిషనరేట్ పరిధిలో శనివారం నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్‌లో మొత్తం 8 వేల 120 కేసులు పరిష్కరించబడ్డాయని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.



వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదు చేసిన అండర్ ఇన్వెస్టిగేషన్ మరియు కోర్టు విచారణలో ఉన్న (కాంపౌండబుల్) కేసులు కూడా పరిష్కారం పొందాయి. వీటిలో:ఐపీసీ కేసులు -- 674,ఎస్ఎల్ ఎల్ కేసులు -- 17,ఇ-పెట్టి కేసులు -- 2,537,డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 4,892 ఈ విధంగా మొత్తం 8,120 కేసులు సత్వర పరిష్కారం పొందాయని తెలిపారు. సైబర్ నేరాల పరిష్కారంలో రామగుండం కమిషనరేట్ పరిధిలో 75 కేసుల్లో బాధితులకు తిరిగి చెల్లించిన మొత్తం .33 లక్షల 10 వేల 325/, సీసీపీఎస్ పోలీస్ స్టేషన్, రామగుండంలో 9 కేసుల్లో బాధితులకు తిరిగి చెల్లించిన మొత్తం 27 లక్షల 90 వేల 301, మొత్తం 84 సైబర్ నేరాలకు బాధితులకు తిరిగి చెల్లించిన మొత్తం రూ.61 లక్షల,626 అని సిపి తెలిపారు ఈ లోక్ అదాలత్ ద్వారా పెట్టి కేసులు, ట్రాఫిక్, ఎక్సైజ్, డ్రంక్ అండ్ డ్రైవ్ వంటి స్వల్ప చట్టపరమైన కేసులు వేగంగా పరిష్కరించ బడ్డాయని, దీనివల్ల ప్రజలకు సమయం, ఖర్చు ఆదా అయ్యిందని తెలిపారు.గత 15 రోజులుగా రామగుండం పోలీస్ కమిషనరేట్ అధికారులు, కోర్టు సిబ్బంది, కేసుల పక్షాలను ప్రత్యక్షంగా సంప్రదించడం ద్వారా లక్ష్యానికి మించి కేసులు పరిష్కరించబడ్డాయని కమిషనర్ అన్నారు.కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సిబ్బంది కృషిని ప్రశంసిస్తూ, త్వరలో సిబ్బందికి మరియు ప్రతిరోజూ మానిటరింగ్ చేసిన అధికారులకు రివార్డులు అందజేస్తామని తెలిపారు. అదేవిధంగా, రెండు జోన్ల ప్రధాన న్యాయమూర్తులు మరియు జిల్లా న్యాయ సేవా సంస్థకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అంకుశాపూర్‌లో ఘనంగా శోభయాత్ర



**ఆసిఫాబాద్ టౌన్ మార్చి 29 ప్రజా జ్యోతి :**
ఆసిఫాబాద్ జిల్లా కేంద్రానికి సమీపంలోని అంకుశాపూర్ గ్రామంలో శోభయాత్రను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, పటేళ్లు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.సాంప్రదాయ పద్ధతుల్లో, భక్తి శ్రద్ధలతో నిర్వహించిన ఈ శోభయాత్ర గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్రామ వీధులన్నీ ఉత్సాహభరిత వాతావరణంతో కళకళలాడాయి. భక్తిగీతాలు, నినాదాలతో శోభయాత్ర సాగింది.ఈ సందర్భంగా గ్రామస్థులు అందరూ ఏకమై కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ద్వారా గ్రామ ఐక్యతను ప్రతిబింబించారు. శోభయాత్ర గ్రామమంతా ప్రదక్షిణగా తిరిగి, అనంతరం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలతో ముగిసింది

# అంకుశపూర్ తేలివాడలో ఎన్బిఎ మూల్యాంకన పరీక్ష ఘనంగా నిర్వహణ



**ఆసిఫాబాద్ టౌన్ మార్చి 29 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ మండలంలోని అంకుశపూర్ తేలివాడ లోని ప్రీఖూలా స్కూల్ వేదికగా నవభారత సాక్షరతా కార్యక్రమం (చీదూ) మూల్యాంకన పరీక్షను ఘనంగా నిర్వహించారు. ఇది అక్షరమాల కార్యక్రమం భాగంగా జరిగింది.కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ టెకం గంగారం, సర్ప్ సిసి భీమ్ రావు (బూూూ) మరియు స్థానిక మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం గ్రామస్థుల సాక్షరతా స్థాయిని పరిశీలించడం, మహిళలు, విద్యార్థులు, గ్రామస్థులలో సాక్షరతా అవగాహన పెంపొందించడం కోసం ఏర్పాటుచేయబడింది.గ్రామస్థులు కార్యక్రమంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. అధికారులు, గ్రామ నాయకులు సాక్షరతా ప్రోగ్రామ్ ద్వారా గ్రామ అభివృద్ధికి దోహదం అవుతుందని అభిప్రాయపడ్డారు.

# అగర్వాడ గ్రామంలో ఆరోగ్య సవాళ్లపై చర్చలు -- జనసమీకరణ మీటింగ్

**కేరమెరి, మార్చి 29, ప్రజా జ్యోతి:** కేరమెరి మండలంలోని అగర్వాడ గ్రామ పంచాయితీలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో హెల్త్ కేర్ క్యాంప్ నిర్వహణకు పంచాయితీ తరఫున జనసమీకరణ మీటింగ్ ఈ రోజు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వద్దురే రోజ సోనజి, హెడ్ కానిస్టేబుల్ జగదీష్, గ్రామ పటేల్ నాగేష్, గ్రామ పెద్దలు, యువ నాయకులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.గ్రామ సర్పంచ్ వద్దురే రోజ సోనజి తెలిపారు, వచ్చే ఆదివారం (05/04/2026) కేరమెరి మండల కేంద్రంలో హెల్త్ కేర్ క్యాంప్ నిర్వహించబడుతున్నందున, గ్రామంలోని ప్రతి వాడికీ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.పాల్గొన్న అధికారులు, యువత, గ్రామ పెద్దలు ఈ క్యాంప్ సౌకర్యాలను ప్రజల్లో అవగాహన కల్పించడానికి చురుకైన పాత్ర పోషించారు.



# ఉల్లాస్ పథకంలో భాగంగా నిరక్షరాస్యులకు పరీక్షలు

**జన్నారం,మార్చ్29(ప్రజాజ్యోతి):** ఉల్లాస్ పథకంలో భాగంగా మండలంలోని పొనకల్ గ్రామపంచాయతీ పరిధిలోని నిరక్షరాస్యులైన వయోజన మహిళలకు ఆదివారం రోజున మండల కేంద్రంలోని జిల్లా బాలికల ఉన్నత పాఠశాలలో పరీక్షలు నిర్వహించారు.పరీక్షా కేంద్రాన్ని జిలా వయోజన విద్యాధికారి ఏ. పురుషోత్తం సందర్శించారు. పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చదువుకోవాలని, మంచిర్యాల జిల్లాను 100% అక్షరాస్యత జిల్లాగా తీర్చిదిద్దాలని అన్నారు. నిరక్షరాస్యతను నిర్మూలించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉల్లాస్ పథకాన్ని అమలు చేస్తున్నాయని, దీనిలో భాగా 15 ఏళ్ల పైబడిన నిరక్షరాస్యులను గుర్తించి వారిని అక్షరాసులుగా మార్చేందుకు చదవడం రాయడం నేర్పించడమే ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ ఏ. సత్యనారాయణమూర్తి, ఏపిఎం లలిత కుమారి, డిఆర్పి కందుల తిరుపతి, ఎం సుమన్ ,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణిని ఉన్నత స్థాయిలో నిలిపిన వ్యక్తి బలరామ్

**- సమాజ సేవలో ఆదర్శంగా నిలిచిన మహోన్నత వ్యక్తిత్వం**

**- సింగరేణి మాజీ సీఎండి బలరాం కు ఘనంగా పౌర సన్మానం, వీడ్కోలు కార్యక్రమం**



**మంచిర్యాల, 29 మార్చి ( ప్రజా జ్యోతి):** సింగరేణి సంస్థను అత్యున్నత స్థాయికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించిన మాజీ సీఎండీ ఎన్. బలరామ్ సమాజ సేవలోనూ ఆదర్శప్రాయ వ్యక్తిగా నిలిచారని విశ్రాంత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కాకి మాధవరావు కొనియాడారు. ఉన్నత స్థానాలకు చేరుకున్నవారు తమ మూలాలను మరవకుండా సమాజానికి సేవ చేయాల్సిన అవసరం ఉందన్నారు.బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లోని సురవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియంలో సింగరేణి ఎంప్లాయీస్, సిటిజన్స్ ఫోరం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన బలరాం కు పౌర సన్మానం, వీడ్కోలు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కాకి మాధవరావు మాట్లాడుతూ, కింది స్థాయి నుంచి ఎదిగి సింగరేణి సీఎండీగా సంస్థను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లిన నాయకుడిగా బలరాంను కొనియాడారు. ఉన్నత హోదాలో ఉన్నప్పటికీ చిన్ననాటి కష్టాలను మరచిపోకుండా పేదలకు చేయూతనివ్వారని, "ఎందరో నన్ను ఆదర్శంగా భావిస్తారు, కానీ నాకు మాత్రం బలరాం ఆదర్శం" అని భావోద్వేగంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఐఐఎస్ అధికారి జె.బి. రాజు మాట్లాడుతూ, బలరామ్ చేసిన సేవలకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తగిన గుర్తింపు ఇవ్వాలని కోరారు. విశ్రాంత ఐఆర్‌టీఎస్ అధికారి భరత్ భూషణ్, ఐఏఎస్ అధికారిణి జి.డి. అరుణ, మాజీ మంత్రి రవీంద్ర నాయక్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, తుమ్మల ప్రఫుల్ కుమార్ రెడ్డి, పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ చొప్పర బాలకృష్ణ తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా బలరాం పర్యావరణ పరిరక్షణపై రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గోళ్ల రమేష్, భూక్యా కృష్ణమూర్తి, గొల్లపల్లి దయానంద్, మహేశ్వర్ రాజ్, పులి మోహన్ తదితరులు పాల్గొన్నారు. సింగరేణి పరిధిలోని కొత్తగూడెం, మణుగూరు, ఇల్లందు, గోదావరిఖని, శ్రీరాంపూర్, మందమర్రి, భూపాలపల్లి తదితర ప్రాంతాల నుంచి వందలాది మంది ఉద్యోగులు, సామాజిక కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా మాజీ సీఎం డి ఎన్. బలరాం మాట్లాడుతూ, 137 ఏళ్ల సింగరేణి సంస్థకు సేవ చేసే అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. తన విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. సింగరేణి మరింత అభివృద్ధి చెందేలా ప్రణాళికలు రూపొందించామని, సంస్థను జాతీయ స్థాయిలో విస్తరించేందుకు కృషి చేసినట్లు తెలిపారు. ఇతర వక్తలు మాట్లాడుతూ, బలరాం నాయకత్వంలో సింగరేణిలో కీలక ఆర్థిక సంస్కరణలు జరిగాయన్నారు. సంస్థ టర్నోవర్ 22,882 కోట్ల నుంచి 37,000 కోట్లకు, గ్రాస్ ప్రాఫిట్ 2,845 కోట్ల నుంచి 8,456 కోట్లకు, నెట్ వర్త్ 8,421 కోట్ల నుంచి 24,100 కోట్లకు పెరిగిందన్నారు. క్రెడిట్ రేటింగ్ ఏ ఏ – నుంచి ఏ ఏ ం కు మెరుగుపడగా, ఎల్ఐసి పెట్టుబడులు గణనీయంగా పెరిగాయని తెలిపారు.అలాగే ఒడిశాలో నైనీ బొగ్గు గని, ఎస్టీపీపీలో 800 మెగావాట్ల విద్యుత్ ప్రాజెక్ట్, రాజస్థాన్‌లో 1500 మెగావాట్ల సౌర విద్యుత్ కేంద్రం, కర్ణాటకలో ఖనిజ అన్వేషణలో ఆయన పాత్ర విశేషమని కొనియాడారు. సింగరేణిలో ఉచిత కోటి రూపాయల ప్రమాద బీమా అమలు, పర్యావరణ పరిరక్షణలో భాగంగా వేలాది మొక్కల నాటకం వంటి కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు.

# " ప్రజా జ్యోతి " వార్త కథనానికి స్పందన

**- ప్రతిరోజు చెత్తను తొలగిస్తున్న సిబ్బంది**







**మంచిర్యాల, 29 మార్చి (ప్రజా జ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో దేవాలయాలు, ప్రధాన కూడళ్ల వద్ద ప్లాస్టిక్ వినియోగం మరియు చెత్త వేయడాన్ని నిషేధిస్తూ అధికారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినప్పటికీ, వాటి అమలు సరిగా లేదన్న విమర్శలపై ఈ నెల 11న "ప్రజా జ్యోతి" పత్రికలో ప్రచురితమైన "హెచ్చరిక బోర్డులు ఉన్నా చెత్త కుప్పలు అలాగే" అనే కథనానికి స్పందన లభించింది. మంచిర్యాల రామ్ నగర్‌లో జాతీయ రహదారి పక్కన ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం ప్రవేశ ద్వారం సమీపంలో ప్రతిరోజూ ప్లాస్టిక్ కవర్లు, అట్టపెట్టెలు మరియు ఇతర చెత్త కుప్పలు పేరుకుపోయి తీవ్ర అస్వచ్ఛత నెలకొన్నది. దేవాలయం పరిసరాలు అయినప్పటికీ చెత్త వేయడం కొనసాగడంతో దోమలు, ఇతర జంతువులు పెరిగి, భక్తులకు ఇబ్బందులు కలుగుతున్నాయి. ఈ సమస్యను "ప్రజా జ్యోతి" కథనం ద్వారా వెలుగులోకి తీసుకురావడంతో పాటు నగర మేయర్ ధర్ని మధుకర్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన స్పందించి సంబంధిత సిబ్బందికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. ఆ మేరకు ప్రస్తుతం ఆలయం వద్ద చెత్తను ప్రతిరోజూ ఉదయం తొలగిస్తున్నట్లు కనిపిస్తోంది. దీంతో భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అయితే సమస్య పూర్తిగా పరిష్కారం కావాలంటే చెత్త వేస్తున్న వారిపై మున్సిపల్ చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు జరిమానాలు విధించాల్సిన అవసరం ఉందని అభిప్రాయ పడుతున్నారు. అలాగే ఈ ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే చెత్త వేస్తున్న వారిని గుర్తించి చర్యలు తీసుకోవడం సులభమవుతుందని సూచిస్తున్నారు. అంతేకాకుండా, ఒక ఈ ఆలయం విషయంలోనే కాకుండా మంచిర్యాల నగరంలోని అన్ని దేవాలయాల వద్ద కూడా చెత్తాచెదారం పేరుకు పోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని భక్తులు అభిప్రాయపడుతున్నారు. ప్రతి ఆలయం వద్ద శుభ్రతను కచ్చితంగా పాటించేలా ప్రత్యేక చర్యలు చేపట్టి, భక్తులకు ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ అధికారులు దృష్టి సారించాలని కోరుతున్నారు.

# తల్లిదండ్రుల సంరక్షణ బిల్లుపై సీనియర్ సిటిజన్స్ హర్షం

**- సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రులకు కృతజ్ఞతలు**

**మంచిర్యాల, 29,మార్చి (ప్రజా జ్యోతి):** వయోవృద్ధులైన తల్లిదండ్రుల సంరక్షణ కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన బిల్లుపై సీనియర్ సిటిజన్స్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఇతర మంత్రులకు, కాంగ్రెస్ ప్రభుత్వానికి డెమోక్రటిక్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.సంఘం నాయకులు మాట్లాడుతూ, ప్రస్తుతం రాష్ట్రంలో అనేక మంది ఉద్యోగులు తమ వయోవృద్ధ తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తున్న పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో, తల్లిదండ్రుల సంరక్షణను నిర్లక్ష్యం చేసే ఉద్యోగుల వేతనంలో నుంచి కొంత భాగాన్ని నేరుగా తల్లిదండ్రులకు అందించే విధంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బిల్లు ఎంతో ప్రాముఖ్యత కలిగినదని పేర్కొన్నారు. శాసన సభలో బిల్లుకు ఆమోదం లభించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.డెమోక్రటిక్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు తోట రంగయ్య, ప్రధాన కార్యదర్శి ఆళ వందార్ వేణు మాధవ్, నాయకులు రాళ్లబండి రాజన్న తదితరులు మాట్లాడుతూ, ఈ బిల్లుకు శాసన మండలిలో కూడా త్వరితగతిన ఆమోదం లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుని వెంటనే ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు.కేవలం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే కాకుండా, ఇతర ప్రభుత్వ సంస్థలు, పబ్లిక్ సెక్టార్ యూనిట్లు, అలాగే ప్రైవేట్ మరియు సాఫ్ట్వేర్ రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులపై కూడా ఈ చట్టాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం అనేక మంది వయోవృద్ధులు ఆర్థిక సమస్యలు, అవమానాలు ఎదుర్కొంటూ జీవనం సాగిస్తున్నారని, ఈ బిల్లు అమల్లోకి వస్తే వారికి ఆర్థిక భద్రతతో పాటు గౌరవప్రదమైన జీవనం లభిస్తుందని తెలిపారు.మరోసారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులకు సీనియర్ సిటిజన్స్ తమ కృతజ్ఞతలు తెలిపారు.

# ఆశా వర్కర్ల పోరాటం హామీలు అమలు కాకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం - వెలిశాల క్రిష్ణమాచారి



**ఆసిఫాబాద్ టౌన్ మార్చి 29 ప్రజా జ్యోతి :** సిఐటియు ఆధ్వర్యంలో కౌటాల మండలకేంద్ర ప్రధాన రహదారిపై జరిగిన "ఆశా చలో హైదరాబాద్" కార్యక్రమంలో ఆశా వర్కర్లు, సిఐటియు నాయకులు కలసి నిరసన వ్యక్తం చేశారు.సీఐటియు జిల్లా సహాయ కార్యదర్శి వెలిశాల క్రిష్ణమాచారి నేతృత్వంలో అక్రమ అరెస్టులను ఖండిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు.ఈ సందర్భంగా ఆయన, ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం, రూ. 18,000/- చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాల్సిన అవసరం ఉన్నట్లు పేర్కొన్నారు. అర్ధరాత్రి సమయంలో ఆశా వర్కర్లను అరెస్టు చేయడం అప్రజాస్వామికం అని మండిపడ్డారు.ప్రభుత్వం స్పందించకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు వివాదాస్పదంగా చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లతో పాటు మోగ్రా అర్చన, పెంటక్క తదితరులు పాల్గొన్నారు.

# కో -ఆప్షన్ సభ్యుల ఎన్నికలకు దరఖాస్తులు ఆహ్వానం

**- మంచిర్యాల నగరపాలక సంస్థ కమిషనర్ జి. అన్వేష్**

**- ప్రత్యేక నిబంధనల ప్రకారం ఎంపికలు -- అర్హతల వివరాలు విడుదల**






**మంచిర్యాల, 29,మార్చి (ప్రజా జ్యోతి):** మంచిర్యాల నగర పాలక సంస్థలో కో-ఆప్షన్ సభ్యుల ఎన్నికలకు సంబంధించి ముఖ్యమైన ప్రకటనను కమిషనర్ జి. అన్వేష్ విడుదల చేశారు. తెలంగాణ మున్సిపాలిటీస్ కో-ఆప్షన్ మెంబర్ నిబంధనలు-2020 ప్రకారం ఈ ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మున్సిపల్ పరిపాలనలో ప్రత్యేక పరిజ్ఞానం లేని ముగ్గురు (3) సభ్యులను ఎన్నుకోవాల్సి ఉంటుందని, వారిలో ఒకరు మహిళ అయి ఉండాల న్నారు. అలాగే అల్పసంఖ్యాక వర్గాలకు చెందిన ఇద్దరు (2) సభ్యులను ఎన్నుకోవాలని, వారిలో ఒకరు మహిళ ఉండటం తప్పనిసరని తెలిపారు.ఈ ఎన్నికలు ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ.ఎంఎస్. నెం.57 మరియు జి.ఓ.ఎంఎస్. నెం.58 (మున్సిపల్ పరిపాలన ఢ పట్టణాభివృద్ధి శాఖ, తేదీ: 16.03.2020) నిబంధనల ప్రకారం నిర్వహించబడతాయని కమిషనర్ స్పష్టం చేశారు.కో-ఆప్షన్ సభ్యులుగా ఎన్నికలో పాల్గొనదలచిన అభ్యర్థులు మున్సిపల్ కౌన్సిల్ ఓటరు జాబితాలో నమోదు అయి ఉండి, కనీసం 21 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలని, అలాగే మున్సిపల్ కౌన్సిల్ చైర్పర్సన్, ఉప చైర్పర్సన్ లేదా వార్డు సభ్యులుగా కనీసం ఐదు సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలని, అదేవిధంగా మున్సిపాలిటీ పరిధిలోని రెవెన్యూ మండలంలోని గ్రామ పంచాయితీలో సర్పంచ్, ఉప సర్పంచ్ లేదా వార్డు సభ్యులుగా కనీసం ఐదు సంవత్సరాల అనుభవం కలిగి ఉన్నవారికి కూడా అర్హత ఉంటుందన్నారు.ఇక మున్సిపల్ స్థిర న్యాయవాదిగా (స్టాండింగ్ కౌన్సిల్) కనీసం మూడు సంవత్సరాలు పనిచేసిన న్యాయవాదులు, కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వాలలో గెజిటెడ్ అధికారి హోదాలో పనిచేసి విరమణ పొందిన, మున్సిపల్ పరిపాలనపై అనుభవం కలిగిన వ్యక్తులు కూడా అర్హులుగా వివరించారు.అల్పసంఖ్యాక వర్గాలకు చెందిన సభ్యుల విషయంలో, వారు మున్సిపల్ ఓటరు జాబితాలో నమోదు అయి ఉండటంతో పాటు 21 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలని, అలాగే వారు ఆయా అల్పసంఖ్యాక వర్గాలకు చెందిన వారై ఉండటం తప్పనిసరని,అభ్యర్థులు తమ దరఖాస్తులతో పాటు అర్హతలకు సంబంధించిన ధృవపత్రాలను జతచేసి 30-03-2026 నుంచి 05-04-2026 వరకు సాయంత్రం 5 గంటల లోపు మంచిర్యాల నగర పాలక సంస్థ కమిషనర్ కార్యాలయానికి సమర్పించాలని కమిషనర్ సూచించారు.

# నల్ల వజ్రం పురస్కారం అందుకుంటున్న సీనియర్ రిపోర్టర్ భాస్కర్ల రాజేశం

**- ఎంసీఎల్ 29 ఏ. ఉగాది కోలోత్సవాల్లో జాతీయ స్థాయి ఉగాది పురస్కారం**



**మంచిర్యాల, 29, మార్చి ( ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లాకు చెందిన నల్ల వజ్రం పురస్కారం ను భాస్కర్ల రాజేశం -జాతీయ స్థాయి ఉగాది పురష్కారాల్లో అనుకున్నారు.వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న వారిని సామాజిక సేవా తత్పరులుగా గుర్తించి నల్ల వజ్రం పురష్కారం అందించారు. ఆదివారం రాత్రి గోదావరిఖనిలో తారా ఆర్ట్స్ అకాడమీ ఫౌండర్, అధ్యక్షుడు సంకె రాజేశం ఆధ్వర్యంలో జాతీయ స్థాయి ఉగాది పురసారాలు ఘణంగా నిర్వహించారు. సింగరేణి ప్రాంతం 11 జిల్లాల్లో కోల్బెల్ట్ వివిద రంగాల్లో సేవలందించని వారికి ఈ అవార్డులను ప్రధానం చేశారు. శ్రీరాంపూర్ సింగరేణి ప్రాంతానికి చెందిన సీనియర్ రిపోర్టర్, తెలంగాణా ఉద్యమ కారుడు, సామాజిక సేవా కార్యకర్తగా భాస్కర్ల రాజేశంను గుర్తించి నల్ల వజ్రం పురస్కారం-2026 అవార్డును ప్రధానం చేశారు. ఈ అవార్డును జాతీయ ఎస్సీ మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ వడ్డెపెల్లి రాంచందర్, రామగుండం మేయర్ మహంకాలి స్వామిల చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా భాస్కర్ల రాజేశం మాట్లాడుతు, 30 సంవత్సరాలుగా శ్రీరాంపూర్ సింగరేణి ఏరియాలో రిపోర్టర్ గా సేవలందిస్తున్నాని, తెలంగాణా ఉద్యమం, సకళజనుల సమ్మె, జేఏసీ కోకన్వీనర్ గా సేవలందించిన తనను గుర్తించి తారా ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షుడు సంకె రాజేశం నల్ల వజ్రం పురస్కారం అవార్డు ప్రధానం చేయడం పట్ల సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. నల్ల వజ్రం పురస్కారం అవార్డు పొందిన రాజేశంను టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్రెడ్డి, ఉపాధ్యక్షుడు బండి రమేష్, సీనియర్ రిపోర్టర్ రాళ్ల బండి రాజన్న, కళాకారుడు గజ్జెల్లి రాజలింగులు అభినందించారు.

# లక్ష్మీపూర్ గ్రామంలో రూ.4 లక్షల సీసీ రోడ్డు పనులకు ఘన శంకుస్థాపన

**ఆసిఫాబాద్ టౌన్ మార్చి 29 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం లోని లక్ష్మీపూర్ గ్రామపంచాయతీలో మౌలిక వసతుల అభివృద్ధి దిశగా మరో ముందడుగు పడింది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) కింద రూ.4 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఈరోజు శంకుస్థాపన నిర్వహించారు. గ్రామ సర్పంచ్ చిన్ను ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం గ్రామ ప్రజల్లో ఆనందాన్ని కలిగించింది.ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ అజయ్ కుమార్, మాజీ సింగిల్ విండో చైర్మన్ జే. పెంటు, మాజీ సర్పంచ్ తుకారం పాల్గొని పనులను ప్రారంభించారు. గ్రామంలో మౌలిక వసతులు మెరుగుపడితే ప్రజల జీవన ప్రమాణాలు కూడా మెరుగవుతాయని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా సీసీ రోడ్డు నిర్మాణంతో వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యలు తగ్గి, రాకపోకలు సులభతరం అవుతాయని తెలిపారు.గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకుంటూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా పనులు చేపట్టాలని వారు సూచించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పటేల్, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొని శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## 55 వ డివిజన్లో భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణం

**-పాల్గొన్న మంచిర్యాల డీసీసీ మాజీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ**



**మంచిర్యాల, 29,మార్చి ( ఇలా జ్యోతి ):**
మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 55 వ డివిజన్‌లోని హనుమాన్ ఆలయంలో భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణంను శనివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు . ఈ ప్రత్యేక కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సల్ల రమ్య–మహేష్, స్థానిక కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు పాల్గొని భక్తిమయ వాతావరణాన్ని సృష్టించారు. భక్తులు ఉత్సాహభరితంగా హనుమాన్ చాలీసా పారాయణం చేసి, ఆలయంలో పవిత్రత మరియు భక్తి గీతాలతో కార్యక్రమాన్ని సజీవంగా మార్చారు. ఈ కార్యక్రమం స్థానిక ప్రజల కలసికట్టును, సామూహిక భక్తిని ప్రతిబింబించిన ఘన సంఘటనగా నిలిచింది.

## చిన్నపిల్లలకు మంచి విద్య, సంస్కృతి, మర్యాదలను నేర్పించాలి

**మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ**

**42వ డివిజన్లో లిటిల్ సంస్కార్ స్కూల్ ప్రారంభం**




**మంచిర్యాల, 29, మార్చి:** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 42వ డివిజన్‌లో లిటిల్ సంస్కార్ స్కూల్ ను ఘనంగా ఆదివారం ప్రారంభించారు మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు, ఒక్కిరాల సురేఖ ఈ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య–మహేష్, స్థానిక కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ, “చిన్నపిల్లలకు మంచి విద్య, సాంస్కృతిక విలువలు, మర్యాదలను నేర్పించడం మన ప్రధాన లక్ష్యం. చిన్న వయసులోనే సాంప్రదాయాలను, మంచి మార్పును పిల్లలలో నింపడం అత్యంత ముఖ్యమని నేను భావిస్తున్నానని అన్నారు. ఈ ప్రారంభోత్సవంలో విద్యా, సాంస్కృతిక కార్యకలాపాలు, ఆటలు ఇతర ఉత్సాహభరిత కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం స్థానిక ప్రజల శ్రద్ధను ఆకర్షిస్తూ, పిల్లలలో భవిష్యత్తులో మంచి సామాజిక, సాంస్కృతిక విలువలను నింపే మార్గాన్ని ఏర్పరచింది



## కూలీ కుటుంబానికి ఇల్లు అందజేస్తామని కాంగ్రెస్ నేత హామీ

**ఆసిఫాబాద్ టౌన్ మార్చి 29 ప్రజా జ్యోతి :**
ఆసిఫాబాద్ జిల్లా, వాంగిడి మండలం, జంబుల్లారి గ్రామపంచాయతీ పరిధిలోని లంజని వీర గ్రామంలో ఒక నివాస గోడ అకస్మాత్తుగా కూలిపోయింది. ఈ ప్రమాదంలో విధవ బుజ్జి నిరాశ్రయురాలయ్యారు. బుజ్జికి నాలుగు కుమారులు ఉన్నప్పటికీ, వారు కూలీ పనులు చేయుతూ జీవనం సాగిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన సమాచారం అందగానే కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గురునూలే నారాయణ బాధితురాలిని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. గ్రామస్తులు ఇప్పటికే ఆర్థిక సహాయం అందించినట్టు చెప్పారు. అలాగే, ప్రభుత్వం ద్వారా ఇందిరామా ఇల్లు మంజూరు చేయాలని కోరారు. కాంగ్రెస్ నాయకులు సంబంధిత అధికారులకు సమాచారం అందించి, జిల్లా కలెక్టర్ మరియు తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్ళి, త్వరలోనే



ఇల్లు మంజూరు చేయించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జీ. విట్టల్, గ్రామ పెద్దలు, కారోబార్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బాల్క సుమన్

**-నిరుపేద విద్యార్థి కుటుంబాన్ని ఆదుకోవాలి**



**మంచిర్యాల, 29,మార్చి (ప్రజా జ్యోతి):**
మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గం చెన్నూరు పట్టణంలో విషాద సంఘటన చోటుచేసుకుంది. స్థానిక సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న శ్రీహిందూ అనే విద్యార్థిని హాస్టల్‌లో క్రిమిసంహారక మందు సేవించడంతో తీవ్ర అస్వస్థతకు గురైంది. వెంటనే కుటుంబ సభ్యులు మంచిర్యాల పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ ఆమె మృతి చెందింది. ఈ ఘటనతో విద్యార్థిని కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ఈ సందర్భంగా ఆదివారం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో బాధిత కుటుంబ సభ్యులను మాజీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బాల్క సుమన్ పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ సంఘటనపై విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాల్క సుమన్ మాట్లాడుతూ, నిరుపేద విద్యార్థి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కుటుంబం లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించడంతో పాటు 50 లక్షల ఎక్స్‌గ్రేషియా, 5 ఎకరాల భూమిని ప్రభుత్వం ఇవ్వాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా హాస్టళ్లలో పర్యవేక్షణను బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొని బాధిత కుటుంబానికి సంఘీభావం తెలిపారు.

## మారూటే సపరేటు!కండువాల మార్పు మాములే



**మంచిర్యాలరూరల్ మార్చి29(ప్రజాజ్యోతి):**
మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు తొలిసారిగా నిర్వహించిన సందర్భంలో ప్రజలు వివిధ రాజకీయ పార్టీలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించారు. కార్పొరేషన్లోని 60డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ 44 మంది, బీఆర్ఎస్ పార్టీ తరపున 08మంది, బీజేపీ పార్టీకి 5 గురు, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్‌కు 02 స్థానాలు, జనసేన పార్టీకి చెందిన 01కార్పొరేటర్ ఎన్నికయ్యారు. ఈ ఫలితాలు ప్రజలు ఒక్క పార్టీకి కాకుండా విభిన్న పార్టీలకు అవకాశం ఇస్తూ సమతుల్య రాజకీయ వ్యవస్థను కోరుకున్నారనే సంకేతంగా భావించబడ్డాయి. కానీ ఎన్నికలు ముగిసిన కొద్ది కాలానికే రాజకీయ సమీకరణాలు మారడం ప్రారంభమైంది. బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఇద్దరు కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరగా, అనంతరం బీజేపీ పార్టీకి చెందిన పలువురు కార్పొరేటర్లు కూడా అధికార పార్టీ వైపు మొగ్గు చూపారు. అదనంగా బీఆర్ఎస్‌కు చెందిన మరో ముగ్గురు కార్పొరేటర్లు కూడా కాంగ్రెస్‌లో చేరడంతో ప్రతిపక్ష పార్టీల బలం క్రమంగా తగ్గిపోయింది. ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీ నుంచి ముగ్గురు కార్పొరేటర్లు మాత్రమే కొనసాగుతుండగా, బీజేపీ పార్టీ నుంచి కూడా ముగ్గురు కార్పొరేటర్లు మాత్రమే మిగిలిన పరిస్థితి ఏర్పడింది. పార్టీలు నమ్మి టికెట్ ఇచ్చి ప్రజల ముందుకు తీసుకువచ్చిన నాయకులు గెలిచిన తర్వాత పార్టీ మారడం ప్రజాస్వామ్యానికి అనుకూలం కాదని ప్రజల్లో అభిప్రాయం వ్యక్తమవుతోంది. తమ డివిజన్ అభివృద్ధి కోసం నిధులు సాదించాలనే సాకులతో అధికార పార్టీలో చేరుతున్నామని కొందరు నాయకుల మనోభావం.
ప్రతిపక్షం బలంగా ఉండడం కూడా ప్రజాస్వామ్యంలో అత్యంత ముఖ్యమైన అంశం. ప్రతిపక్షం ఉంటేనే అధికార పక్షంపై పర్యవేక్షణ ఉండి ప్రజల సమస్యలను బలంగా ప్రస్తావించే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం ప్రతిపక్ష పార్టీల నుంచి ఎన్నికైన కార్పొరేటర్లు అధికార పార్టీలో చేరడంతో ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రజలు ఇచ్చిన తీర్పుకు భిన్నంగా రాజకీయ పరిణామాలు చోటు చేసుకోవడం ప్రజాస్వామ్య భావనను దెబ్బతీస్తుందని పలువురు భావిస్తున్నారు. అధికార పక్షంతో పాటు బలమైన ప్రతిపక్షం కూడా ఉండాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ప్రజా సమస్యలపై గొంతెత్తే ప్రతిపక్షం బలహీనపడితే అభివృద్ధి పనులపై పర్యవేక్షణ లోపంతో పాటు ప్రజల సమస్యలు పరిష్కారానికి ఆలస్యం అవుతుంది అనే ఆందోళన ప్రజల్లో వ్యక్తమవుతోంది.

# సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు వైద్య భీమా కార్డుల గడువు పొడిగించాలని విజ్ఞప్తి




**మంచిర్యాల, 29, మార్చి (ప్రజా జ్యోతి):** సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు సి.పి.ఆర్.ఎం.ఎస్. వైద్య భీమా స్కీంలో చేరే అవకాశాన్ని మరొకసారి ఇవ్వాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆలవంధార్ వేణుమాధవ్ , మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు రాళ్ల బండి రాజన్న విజ్ఞప్తి చేశారు. , పదవి విరమించిన ఉద్యోగులు 2018 ఏప్రిల్ నుంచి సి పి ఆర్ ఎం ఎస్ - ఎన్ ఈ స్కీం ద్వారా వైద్య సౌకర్యాన్ని పొందుతున్నారు. కానీ 2016--2018 మధ్య పదవి విరమించిన రిటైర్డ్ ఉద్యోగులు, గ్రామాల్లో స్థిర నివాసం, నిరక్షరాస్యత, మరియు స్కీం గురించి అవగాహన లేకపోవడం కారణంగా, అవకాశాన్ని కోల్పోయారన్నారు. గడువు తేదీ కారణంగా, కేవలం పెన్షన్ మీద ఆధారపడే ఉద్యోగులు సొమ్ము చెల్లించలే కపోతున్నారు. అలాగే దశాబ్దాల క్రితం మరణించిన ఉద్యోగుల జీవిత భాగస్వాములు ఈ మెడికల్ కార్డు పొందలేకపోయారని తెలిపారు. "మానవతా దృక్పథంతో మరోసారి ఈ స్కీం లో చేరే అవకాశం ఇవ్వాలని కోరుకుంటున్నామన్నారు. వయోభారం పెరుగు తున్నందున, అనేక రిటైర్డ్ ఉద్యోగులు ఇప్పుడు వైద్య అవసరాలకు ఎదుర్కోవాల్సి వస్తోంది. గడువు కారణంగా వారు ఈ అవకాశాన్ని కోల్పోకూడదన్నారు. సీనియర్ రిటైర్డ్ ఉద్యోగులు, వారి కుటుంబాలు, మరియు వైద్య అవసరాలు ఉన్న ఉద్యోగులు మరోసారి ఈ స్కీంలో చేరే అవకాశాన్ని ఇవ్వాలని స్పష్టంగా విజ్ఞప్తి చేశారు.

# మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ప్రజలకు తీవ్ర అన్యాయం

**- మంచిర్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర గౌడ్**



**మంచిర్యాల, 29,మార్చి (ప్రజా జ్యోతి):** కొత్తగా ఏర్పాటు అయిన మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో శనివారం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపులో కార్పొరేషన్ ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని బిజెపి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ విమర్శించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆదివారం ఆయన మాట్లాడారు.మంచిర్యాల కార్పొరేషన్ ప్రజల ఆశలు నెరవేర్చుతూ వారి అవసరాలకు అనుగుణంగా బడ్జెట్ కేటాయిస్తారని కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టినప్పటికీ, కేవలం మూడు డివిజన్లకే కోట్ల రూపాయల నిధులు కేటాయించి మిగతా డివిజన్లకు, ముఖ్యంగా కొత్తగా విలీనమైన గ్రామాలకు అరకొర నిధులు కేటాయించడం ద్వారా ప్రజలను మోసం చేశారని విమర్శించారు. బడ్జెట్ పై కేవలం 45 నిమిషాలు మాత్రమే చర్చలు జరిపి, ప్రతిపక్ష పార్టీలకు మాట్లాడే అవకాశం ఇవ్వకుండా తొందర పాటుగా ఆమోదింపజేశారని మండిపడ్డారు. జిల్లా అదనపు కలెక్టర్ సమక్షంలో ఇష్టం వచ్చినట్లుగా బడ్జెట్ ప్రవేశపెట్టి ప్రజలకు అన్యాయం చేశారన్నారు.మంచిర్యాల కార్పొరేషన్ ఏర్పడినప్పటి నుంచి స్థానిక ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ప్రజలకు ఎన్ని నిధులు కేటాయించారో చెప్పాలని డిమాండ్ చేశారు.. ఎమ్మెల్యే పక్షపాత వైఖరితో బడ్జెట్ ప్రవేశపెట్టినట్లు ఉందని ఆరోపించారు. పట్టణ ప్రగతి కోసం కూడా తగిన నిధులు కేటాయించలేదని అన్నారు.78 కోట్ల బడ్జెట్‌లో కేవలం మూడు డివిజన్లకే భారీ నిధులు కేటాయించడం వెనుక ఆంతర్యం ఏమిటని పార్టీ జిల్లా అధ్యక్షులు ప్రశ్నించారు. కాంట్రాక్టులు లేకుండా మంచిర్యాల మార్కెట్‌లో రోడ్డు వెడల్పు పేరుతో అడ్డగోలుగా పనులు చేసి కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని విమర్శించారు. అభివృద్ధి పేరుతో వ్యాపార సముదాయాలు, ఇళ్లను కూల్చివేస్తున్నారని, ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోవడం లేదన్నారు.మంచిర్యాలలో అభివృద్ధి పేరుతో జరుగుతున్న పనుల వల్ల కొన్ని డివిజన్లలో తాగునీటి సమస్యలు ఏర్పడుతున్నాయని తెలిపారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత 100 రోజుల్లో లక్ష్మీ టాకీస్ చౌరస్తా నుండి గోపాలవాడ వరకు 100 ఫీట్ రోడ్, ఫ్లైఓవర్ నిర్మిస్తానని ఇచ్చిన హామీ నెరవేర్చలేదని విమర్శించారు.అండాలమ్మ కాలనీ, నస్పూర్ ప్రాంతాల్లో ఉన్న డంప్ యార్డులను ఎప్పుడు తరలిస్తారో ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. అంతర్గాం--మంచిర్యాల మధ్య గోదావరి నదిపై కొత్త వంతెన నిర్మాణంపై కూడా స్పష్టత లేదన్నారు.కార్పొరేషన్‌లో ప్రతిపక్ష కార్పొరేటర్లను బెదిరించి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే కార్పొరేషన్ అభివృద్ధిపై దృష్టి పెట్టి అన్ని 60 డివిజన్లకు సమానంగా నిధులు కేటాయించాలని, మొత్తం 200 కోట్ల నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో బీజేపీ తరఫున ప్రజల పక్షాన ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు కమలాకర్ రావు, జిల్లా కార్యదర్శి వైద్య శ్రీధర్, పట్టణ అధ్యక్షులు ఆమీరిశెట్టి రాజ్ కుమార్, సీనియర్ నాయకులు బేర సత్యనారాయణ, నాంపల్లి శ్రీనివాస్ మరియు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామస్తుల దాహార్తిని తీరుస్తున్న సర్పంచ్

**-ట్యాంకర్లతో నీటి సరఫరా**

**నేరడిగొండ మార్చి 29 ప్రజా జ్యోతి :** మండల పరిధిలోని తేజపూర్ గ్రామంలో గత కొన్ని రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడటంతో ప్రజలు నీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గుర్తించిన గ్రామ సర్పంచ్ సింగారి వసుంధర నవీన్ తక్షణమే స్పందించారు.గ్రామస్తులకు నీటి కష్టాలు కలగకూడదనే ఉద్దేశంతో, పంచాయతీ వాటర్ ట్యాంకర్ ద్వారా గ్రామంలోని ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన నీటిని సరఫరా చేసేలా చర్యలు




చేపట్టారు. మిషన్ భగీరథ పనులు పూర్తయ్యే వరకు లేదా సరఫరా పునరుద్ధరించబడే వరకు గ్రామంలో ఎక్కడా నీటి ఎద్దడి రాకుండా చూస్తామని ఈ సందర్భంగా సర్పంచ్ హామీ ఇచ్చారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలగజేస్తాయి

**మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్**

**బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉల్లాసంగా క్రికెట్ టోర్నమెంట్**





**మంచిర్యాల, 29,మార్చి (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఎస్ ఆర్ పి-3, 3ఏ సింగరేణి కార్మికుల క్రికెట్ టోర్నమెంట్ ఉల్లాసభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కారకూరి మనోజ్ వర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ టోర్నమెంట్‌కు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్ ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. అలాగే ఐఎన్టీయూసీ కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు, సిహెచ్ భీమ్ రావు, గరిగే స్వామి, పి వెంకటేశ్వర్లు, ఆర్ ప్రవీణ్, రౌతు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మేయర్ ధర్ని మధుకర్ మాట్లాడుతూ, క్రీడలు మానవ జీవితంలో ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని, అవి శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. సింగరేణి కార్మికులు తమ కఠినమైన పనుల మధ్యలో కూడా క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వడం అభినందనీయమన్నారు. క్రికెట్ వంటి జట్టు క్రీడలు పరస్పర సహకారం, ఐక్యతను పెంపొందించడంతో పాటు యువతలో నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేస్తాయని తెలిపారు. క్రీడల ద్వారా ఆరోగ్యకరమైన జీవన విధానం సాధ్యమవుతుందని, అందరూ క్రీడల వైపు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ పోటీల్లో విజేతలకు ఐఎన్టీయూసీ యూనియన్ తరపున అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించిన నిర్వాహకులను అతిథులు ప్రశంసించారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి సహకరించిన శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాస్‌కు, ప్రాణహిత స్టేడియంలో ఏర్పాట్లు చేసిన సింగరేణి వివిధ విభాగాల అధికారులకు ఐఎన్టీయూసీ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా సీతారాముల తెప్పోత్సవం

**గోదారి నదిలో విహరించిన శ్రీసీతారాములు**

**ఖానాపూర్ మార్చ్ 29 (ప్రజా జ్యోతి ):** ఖానాపూర్ పట్టణంలోని ఉత్తర వాహిని గౌతమి నది తీరాన శ్రీరాంనగర్లో గల అత్యంత పురాతనమైన శ్రీ సీతారామా లక్ష్మణ ఆంజనేయ దేవాలయ శ్రీరామనవమి నవరాత్రులు తోపాటు కళ్యాణం ఘనంగా జరిగింది అనంతరం శనివారం సాయంత్రం స్థానిక గోదావరి నదిలో తెప్పోత్సవ కార్యక్రమం శాస్త్రవేత్తంగా వందలాదిమంది ఆంజనేయ స్వామి భక్తుల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆలయ అర్చకులు విష్ణుంబట్ల కీర్తి రాఘవ శర్మ, ఆలయ అధ్యక్షులు బుక వెంకటేశ్వర్లు, ఆలయ కమిటీ సభ్యులు డా: రాము, ఎలిశెట్టి లింగేశ్వర్, పంబాల భీమేశ్వర్, అయిందాల జనార్ధన్ గడదాసు రవిచరణ్ హనుమాన్ భక్త బృందం తదితరులు పాల్గొనగా గోదావరి ప్రాంతం సాయంత్రం రామనామ స్మరణతో మారుమోగింది.



# ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**జన్నారం,మార్చ్29(ప్రజాజ్యోతి):** జన్నారం మండలం కిష్టాపూర్ గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆదిలాబాద్ పార్లమెంటరీ కార్యదర్శి పులిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 44 ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండా ఎగురవేసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల వారి అభ్యున్నతి కోసమే కీర్తిశేషులు నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని కొనియాడారు. నిరుపేద ప్రజల కోసం ఎన్నో పథకాలు శ్రీకారం చుట్టారని,రాజకీయాల్లో కొత్త ఒరవడి నాంది పలికిన గొప్ప మహోన్నత వ్యక్తి నందమూరి తారక రామారావు అని కొనియాడారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీని అన్ని రంగాలలో ముందుకు నడిపిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# బంబారాలో చలివేంద్రం ప్రారంభం
## జైరాం గారి జ్ఞాపకార్థం సేవా కార్యక్రమం

**ఆసిఫాబాద్ టౌన్ మార్చి 29 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం లోని బంబారా గ్రామంలో వేసవి ఎండలను దృష్టిలో ఉంచుకుని బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేశారు. దివంగత కొబ్రేకడే జైరాం గారి జ్ఞాపకార్థం వారి మనుమలు, మనుమరాళ్లు ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు.



గ్రామంలోని ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాన్ని స్థానిక సర్పంచ్ బెండరే కృష్ణాజీ గారు ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ఒక వ్యక్తి జ్ఞాపకార్థం ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అని పేర్కొన్నారు. ముఖ్యంగా వేసవిలో దాహంతో ఇబ్బంది పడుతున్న వారికి చల్లని తాగునీరు అందించడం మహత్తర సేవ అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఝాడే సంతోష్, కొట్నాక వెంకట్ రావు, మాజీ ఉప సర్పంచ్ బోయిరే ప్రకాష్, మాజీ ఎంపీటీసీ పెట్కార్ వినోద్, కాంగ్రెస్ నాయకుడు డికొండ మహేష్, బీఆర్ఎస్ యువజన అధ్యక్షుడు ఎంగలి రాకేష్ కుమార్, వార్డు సభ్యుడు శైలేష్, క్రీడాకారులు మరియుగ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన ఆడే గజేందర్

**నేరడిగొండ, మార్చి 29 (ప్రజాజ్యోతి):** మండలంలోని కుమారి గ్రామంలో ఆదివారం నిర్వహించిన వివాహ వేడుకకు బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ హాజరయ్యారు. గ్రామానికి చెందిన డోకుర్ రమేష్ కుమార్తె వివాహం వారి స్వగ్రామంలో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు విచ్చేసిన గజేందర్ నూతన వధూవరులను పూలమాలలతో అభినందించి, అక్షింతలు వేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు స్థానిక సర్పంచ్ గోదావరి లస్మన్న, కుప్టాపూర్ సర్పంచ్ మైల నారాయణ, మాజీ పాక్స్ చైర్మన్ మందుల రమేష్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి పాల్గొన్నారు. అలాగే నాయకులు దూర్కి మురళి గౌడ్, ఎండి సద్దాం, విష్ణు వర్ధన్, చిలుకయ్య మరియు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు వివాహ వేడుకలో పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.



# స్పాంగి గ్రామంలో రూ.3 లక్షల సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



**కెరమెరి మార్చి 30:ప్రజా జ్యోతి :** కుంరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలం లోని స్పాంగి గ్రామపంచాయతీలో మౌలిక వసతుల అభివృద్ధి దిశగా మరో ముందడుగు పడింది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) కింద రూ.3 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఈరోజు శంకుస్థాపన నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కార్నెత విమలబాయి, ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం గ్రామ ప్రజల్లో ఆనందాన్ని కలిగించింది.ఈ సందర్భంగా ఉప సర్పంచ్ హీరు,బాపూరావు ఏం రమేష్ కాను, మల్లు, సంతోష్ పాల్గొని పనులను ప్రారంభించారు. గ్రామంలో మౌలిక వసతులు మెరుగుపడితే ప్రజల జీవన ప్రమాణాలు కూడా మెరుగవుతాయని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా సీసీ రోడ్డు నిర్మాణంతో వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యలు తగ్గి, రాకపోకలు సులభతరం అవుతాయని తెలిపారు.గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకుంటూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా పనులు చేపట్టాలని వారు సూచించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పటేల్, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొని శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించిన నాయకులు

**మంచిర్యాల, 29 మార్చి (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో, దాని అనుబంధ కార్మిక సంఘం టిఎన్టియుసి కార్యాలయంలో టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా జరుపుకోవడం జరిగింది. 44 ఏళ్ల స్ఫూర్తి, ఐక్యమత్యం, రాష్ట్ర ప్రగతి మరియు ప్రజా సంక్షేమ పట్ల పార్టీ అంకితభావాన్ని చాటే ఈ సందర్భంలో పార్టీ జెండాను ఎగురవేశారు. కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో, పార్టీ కార్యకర్తలు, నేతలు, సానుభూతిపరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు, సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి టి. మణిరాం సింగ్, ఎస్సీ ఎల్ యు ఉపాధ్యక్షులు గద్దల నారాయణ, పాంటేల శంకరయ్య, అంబాల మచ్చయ్య, ఆర్. గంగాధర్ గౌడ్, పెద్ది రాము, గజ్జల దుర్గయ్య, గైని తిరుపతి ఏ. కుమార్, ఎస్.ఎస్. పాండే, సి.హెచ్. ప్రకాష్, హరికిషన్ పాండే, పుల్లూరి పోశం మోసాది గోపాల్, బొల్లు సత్యానారాయణ, ఎస్.కె. అస్గర్ బాషా, గుండేటి శంకర్, ఎం. వెంకటస్వామి, కొత్తూరి నారాయణ, మేకల రాజయ్య, షబానా బేగం, పోతురాజుల రాములు, కీర్తి మల్లేష్ వంటి నాయకులు పాల్గొన్నారు.కార్యక్రమంలో నేతలు, కార్యకర్తలు ప్రజల సమస్యలపై నిరంతరం మమేకమై, వారికి ఎదురైన సాధక బాధలను పంచుకునేలా, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేయాలని నాయకులు కోరారు . ఈ కార్యక్రమం ద్వారా తెలుగుదేశం పార్టీ సంఘటిత ఐక్యమత్యం, ప్రజా సంకల్పం, సామాజిక బాధ్యతలను సుస్థిరంగా కొనసాగిస్తున్నట్టు స్పష్టమైంది.కార్యక్రమం చివర, పాల్గొన్న నేతలు మరియు కార్యకర్తలు పసుపు జెండా ఎగరేసి, పార్టీ స్థాపక శ్రీ స్వర్గీయ నందమూరి తారక రామారావు వారిచ్చిన స్ఫూర్తి ప్రకారం ప్రజల సమస్యలకు, రాష్ట్రాభివృద్ధికి కట్టుబడి ఉంటామని మరోసారి నిరూపించారు.



# అసెంబ్లీలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తీరుపట్ల హెచ్చరించిన

**-ఆదివాసి పోరు బిడ్డ ఖానాపూర్ ఎమ్మెల్యేవెడ్మ బొజ్జు పటేల్ -దళిత,గిరిజన ప్రజా ప్రతినిధులను అవమానిస్తె సహించం -అనుభవశాలి కడియం శ్రీహరి పై కౌశిక్ అనుచిత ప్రవర్తన -తోటి కొత్త శాసనసభ్యుడిగా సిగ్గు పడుతున్న, అహంకారాన్ని ప్రజలు పక్క అనగదొక్కుతారు బొజ్జు పటేల్ హితవు**

**ఖానాపూర్ మార్చి 29( ప్రజా జ్యోతి ):** గత కొన్ని రోజులుగా తెలంగాణ హైదరాబాద్ లోని రాజధానిలో అసెంబ్లీ సమావేశాలు వాడి వేడిగా జరుగుతున్నది విధితమేఅయితే అసెంబ్లీ చర్చల్లో భాగంగా సీనియర్ శాసనసభ్యుడు కడియం శ్రీహరి మాట్లాడుతూ ఉండగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీరుకు , ఆదివాసి పోరు బిడ్డ ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ తీవ్రంగా అసెంబ్లీ సాక్షిగా హెచ్చరించారు దళిత , గిరిజన ప్రజా ప్రతినిధులను అవమానిస్తే సహించేది లేదని తామంతా ఉద్యమాల నుంచే వచ్చిన వాళ్ళమని తూటాకు చప్పుళ్ళతో బయపెడితే , బయపడమని ఉద్వేగంగా అన్నారు శాసనసభలో అనుభవజ్ఞులకు పెద్దలకు కనీసం వయసు తారతమ్య భేదం అన్న చూడకుండా ప్రవర్తించిన కౌశిక్ తీరును తోటి నూతన శాసనసభ్యుడిగా సిగ్గుపడుతున్నానని సభ మాట్లాడాలంటే వినయం విధేయత సంస్కారం అవసరమని సభా సాక్షిగా హితవు పలికారు అసెంబ్లీలో ఉన్నది అనుభవకులైన మహిళల ఎమ్మెల్యేలు మంత్రులు మాజీ మంత్రులు పార్టీల కతీతంగా తల్లులతో సమానమని సాటి శాసనసభ్యులు



మంత్రులు మాజీ మంత్రులు అనుభవజ్ఞను గౌరవిస్తామని ఇలా చిల్లర మల్లరగా అసెంబ్లీలో మాట్లాడే సంస్కృతి మాకు లేదని స్పష్టం చేశారు. తుపాకీ ధోరణిలా తోటి శాసన సభ్యులపై ప్రవర్తించిన కౌశిక్ కు తెలియదేమో సీతక్క తుపాకి పట్టి ఉద్యమాలు చేసే నేడు ప్రభుత్వంలో మంత్రిగా పనిచేస్తున్న సంస్కృతి మాదని అన్నారు పదేండ్లు బిఆర్ఎస్ చేసిన అక్రమాల పైన మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీబీసీఐడీ ద్వారా చర్యలు తీసుకోవడంతో పాటు , మా ప్రభుత్వం మిమ్మల్ని తొక్కడం ఖాయం అని హెచ్చరించారు , మళ్ళీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది అక్రమార్కుల అంతు చూస్తుంది అంటూ ఆదివాసి పోరు బిడ్డ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అసెంబ్లీ లో సంచలన వ్యాఖ్యలతో స్పందించారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని అహంకారంతో కన్ను మిన్ను కానకుండా ప్రవర్తిస్తే ప్రజలు యధా స్థానానికి చేరవేస్తారని తెలుసుకోవాలని ఎమ్మెల్యే బొజ్జ్ పటేల్ హితవు పలికారు.

# చదువు ప్రతి ఒక్కరి హక్కు.. నిరక్షరాస్యత నిర్మూలన మన బాధ్యత



**నేరడిగొండ మార్చి 29( ప్రజా జ్యోతి ):** గ్రామీణ ప్రాంతాల్లో మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన 'అమ్మకు అక్షరమాల' కార్యక్రమం ఆదివారం కుమారి మరియు వడ్దూర్ గ్రామాల్లో ఉత్సాహంగా నిర్వహించబడింది. ఆయా గ్రామాల సర్పంచ్‌ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అక్షరాభ్యాసం చేశారు. అక్షరజ్ఞానం ప్రతి ఒక్కరి హక్కువడ్దూర్ సర్పంచ్ ఆడెపు శ్రీకాంత్, మరియు కుమారి సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న, మాట్లాడుతూ, చదువు కేవలం పిల్లలకే పరిమితం కాకూడదని, ప్రతి తల్లి అక్షరజ్ఞానం కలిగి ఉన్నప్పుడే కుటుంబం మరియు సమాజం అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. నిరక్షరాస్యతను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు సమన్వయంతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు: ఉప సర్పంచ్‌లు: ఆడెపు రవి, ఎరడ్ల మమత, చంద్రశేఖర్. సీసీ బండారి విద్యాసాగర్ యాదవ్, మేనేజర్ లీలారాణి, సీసీ కవిత. వీఓఏలు రాజు, రజిత; వీటీలు వనిత, ప్రీతిక; కుమారి వివో జీ కీర్తి గౌడ్; అసిస్టెంట్ అత్రం నీలాబాయి; వీఓలు లస్మన్న మరియు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు అక్షరమాల కిట్లు పంపిణీ చేసి, చదువు పట్ల వారికి ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. గ్రామాల్లో ఇలాంటి వినూత్న కార్యక్రమాలు చేపట్టడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన అశ్విన్ రెడ్డి



**నేరడిగొండ, మార్చి 29:( ప్రజా జ్యోతి ):** ఇటీవల రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన నేరడిగొండ మండల కేంద్రానికి చెందిన లింగాల సత్యనారాయణ గౌడ్ దశదిన కర్మ (పెద్దకర్మ) కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏలేటి అశ్విన్ రెడ్డి హాజరై, సత్యనారాయణ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అశ్విన్ రెడ్డి మాట్లాడుతూ, సత్యనారాయణ గౌడ్ మరణం ఆ కుటుంబానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్న ఆయన, మృతుని కుమారుడు సంతోష్ గౌడ్ మరియు ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని అందించారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ఆ కుటుంబానికి అండగా ఉంటుందని ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. అశ్విన్ రెడ్డి వెంట రవీందర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, మధుకర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, చిన్నూ రెడ్డి మరియు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందేలా కృషి చేస్తా

## -కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్-కుమారి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పరిశీలన





**నేరడిగొండ, మార్చి 29 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ లక్ష్యం పేదలందరికీ సొంత ఇల్లు కల్పించడమేనని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు అందేలా నిరంతరం కృషి చేస్తానని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు. ఆదివారం నేరడిగొండ మండలంలోని కుమారి గ్రామంలో ఆయన పర్యటించి, అక్కడ జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆడే గజేందర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల ద్వారా పేద కుటుంబాలకు ఆత్మగౌరవంతో కూడిన స్థిర నివాసం లభిస్తుందన్నారు. ఇళ్ల నిర్మాణంలో లబ్ధిదారులకు ఏవైనా సమస్యలు ఎదురైతే నేరుగా తన దృష్టికి తీ స ు క ు ంా ఎా ల ని సూచించారు. నాణ్యతతో కూడిన నిర్మాణాలు చేపట్టాలి: ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయడంతో పాటు నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని అధికారులకు, లబ్ధిదారులకు సూచించారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు కుమారి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాసరలో మహదేవ్ కాటి వేడుకలు

### పురవీధుల్లో మహదేవ్ కాటి సంబరాలు

### బాసర మహిళలు హారతులతో స్వాగతం పలికిన మహదేవ్ కాటిని



**బాసర మార్చ్ 29 (ప్రజా జ్యోతి) :** బాసర మండల కేంద్రంలో వీరశైవ లింగాయత్ చిట్టెపు సంఘం ఆధ్వర్యంలో మహదేవ్ కాటి కన్నుల పండుగగా నిర్వహించారు ముందుగా బాసరలోని పవిత్ర గోదావరి లో మహదేవ్ కాటికి జలాభిషేకాలు చేసి మహా హారతి ఇచ్చారు బాసర పురవీధుల్లో ఊరేగింపుగా మహదేవ్ కాటిని ఎత్తుకొని ఊరేగింపుగా జంగమప్ప నాగేష్ ఇంటి వద్ద ప్రతిష్ట చేశారు ఈ కార్యక్రమంలో బాసర గ్రామస్తులు వీరశైవ లింగాయత్ చిట్టెపు సంఘం వారు గ్రామస్తులు కలిసి ఊరేగింపుగా బుర్ర గణేష్ హనుమాన్ దగ్గర ఉంచుతారు ఈ కార్యక్రమంలో నాగేష్ అప్ప పీరన్ రావు ముఖిడి శంకర్ రాజు దేశాయ్ విజ్జు దేశాయ్ బండారి ఆనంద్ చిట్టెపు రామారావు బాబురావు నర్సింగ్ రావు సతీష్ హనుమాన్లు సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేవెడ్మ బొజ్జు పటేల్‌ని కలిసిన నూతన బార్

### అసోసియేషన్ అధ్యక్షులు మట్టేరీ రాజశేఖర్ తదితరులు



**ఖానాపూర్ మార్చి 29( ప్రజా జ్యోతి ) :** నిర్మల్ జిల్లాఖానాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఇటీవల నూతనంగా ఎన్నికైనమట్టేరీ రాజశేఖర్,ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ని శనివారం సాయంత్రం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మర్యాదపూర్వకంగా తదితర న్యాయవాదులతో కలిసి కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బార్ అసోసియేషన్ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసారు అసోసియేషన్ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని అన్నారు అంతరం ఎమ్మెల్యేను కమిటీ సభ్యులు సత్కరించగా నూతన అధ్యక్షుడు రాజశేఖర్ ను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ డిసిసి ఉపద్యక్షులు న్యాయవాది రాజురా సత్యం, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లిడర్ ఆసిఫ్ అలీ, న్యాయవాదులు బక్క శెట్టి కిషోర్,బాశెట్టి శివ,షబ్బీర్ పాష, వెంకట్ మహేంద్ర తదితరులు ఎమ్మెల్యే ను కలిసిన వారిలో ఉన్నారు.


# ముని పెల్లి గ్రామంలో 10 లక్షల నిధులతో సిసి రోడ్డు పనులు ప్రారంభం




**లక్ష్మణ చాంద, మార్చి 29(ప్రజా జ్యోతి):** మండలంలోని మునిపెల్లి గ్రామంలో 10 లక్షల ఎన్ఆర్ఈ డిజియస్ నిధులతో సిసి రోడ్డు పనులను స్తానిక సర్పంచ్ మేడిపెల్లి సునీత గంగాధర్ ఆదివారం రోజున ప్రారంభించారు. త్వరలో ఈ పనులను పూర్తి చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నూతికాడి రంజిత్ రెడ్డి,మాజి సర్పంచ్ కమల్ కోట వెంకట్ రెడ్డి,మాజి మార్కెట్ కమిటి డైరెక్టర్ గురాల లింగారెడ్డి,నాయకులు కమల్ కోట్ లింగా రెడ్డి , షేర్ రాజా రెడ్డి , నూతి కాడి రాజా రెడ్డి , చిన్నారుట్ల రాజు, అబ్బడి నర్సా రెడ్డి, సాహుస్సేన్, కుమ్మరి నారాయణ, గొల్ల నారాయణ, గుండ్ల సతీష్,సాకలి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 31లోగా ఆస్తి పన్ను, లైసెన్స్ ఫీజులు చెల్లించండి

### పట్టణ అభివృద్ధికి పన్నులు కీలకం-చివరి తేదీకి ముందే చెల్లించాలని విజ్ఞప్తి




**ఆసిఫాబాద్ టౌన్ మార్చి 29 (ప్రజా జ్యోతి):** ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు ఈనెల 31వ తేదీలోగా ఆస్తి పన్ను, వ్యాపార లైసెన్స్ ఫీజులు చెల్లించాలని కమిషనర్ గజానంద్ సూచించారు. ఆదివారంఆయనమాట్లాడుతూగడువు సమీపిస్తున్నందున ఇంకా బకాయిలు ఉన్న వారు వెంటనే చెల్లించాలని కోరారు. గడువు దాటిన తర్వాత చెల్లింపులు చేస్తే నిబంధనల ప్రకారం పెనాల్టీలు విధించబడతాయని హెచ్చరించారు. పట్టణ అభివృద్ధి కార్యక్రమాల కోసం పన్నుల వసూళ్లు కీలకమని పేర్కొంటూ, ప్రజలు బాధ్యతగా వ్యవహరించి పన్నులు చెల్లించాలని కోరారు. చివరి తేదీకి ముందుగానే చెల్లించి జరిమానాలను నివారించుకోవాలని సూచించారు.

# బిసి మహిళలకు రిజర్వేషన్ లలో సబ్ కోటాకై అమరణ దీక్షకు సిద్ధం


### - రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు, హైకోర్టు ప్రముఖ న్యాయవాది శ్రీమతి పేరం అలేఖ్య

**మంచిర్యాల , 29 మార్చి (ప్రజాజ్యోతి):** బిసి మహిళలకు రిజర్వేషన్లలో ప్రత్యేక సబ్ కోటా కల్పించాలని డిమాండ్ చేస్తూ అమరణ నిరాహార దీక్షకు సిద్ధమని బిసి కులాల ఉద్యమ పోరాట సంఘం తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు, హైకోర్టు ప్రముఖ న్యాయవాది శ్రీమతి పేరం అలేఖ్య హెచ్చరించారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ, 2023 సెప్టెంబర్‌లో కేంద్ర ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లును వేగంగా ఆమోదించినప్పటికీ, అందులో బిసి మహిళలకు తగిన ప్రాధాన్యం కల్పించలేదని విమర్శించారు. ఈ బిల్లు అగ్రవర్ణాలకు మేలు చేసే విధంగా ఉందని, దేశంలోని కోట్లాది బిసి మహిళలు దీనిని వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లును 2027 నుంచి అమలు చేయాలనే ప్రయత్నాలు జరుగుతున్న నేపథ్యంలో, మొత్తం 33 శాతం మహిళా రిజర్వేషన్‌లో కనీసం 16.5 శాతం బిసి మహిళలకు కేటాయించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆమె కోరారు. అలాగే తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో కూడా బిసి మహిళలకు 16.5 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని తీర్మానం చేయాలని, ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ డిమాండ్లు నెరవేరని పక్షంలో రానున్న 2029 అసెంబ్లీ మరియు లోక్‌సభ ఎన్నికలను వ్యతిరేకిస్తూ అమరణ నిరాహార దీక్ష చేపడతానని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి నాయకురాలు కుమ్మరి కోడూరి లీలావతి ప్రజాపతి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ మూల రేణుక భాస్కర్ గౌడ్, జన్నారం మండలం మహిళా విభాగం అధ్యక్షురాలు ఫోతు విజయ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం

### ఎన్టీఆర్ అభిమాన సంఘ అధ్యక్షులు కొండాజి సాయిప్రసాద్

**ఖానాపూర్ మార్చి 29( ప్రజా జ్యోతి ):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సంచలనం రేపి 44 సంవత్సరాల క్రితం ఆవిర్భావమైన తెలుగుదేశం పార్టీ దినోత్సవాన్ని నిర్మల్ జిల్లా ఖానాపూర్ లోని ఎన్టీఆర్ చౌక్ లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎన్టీఆర్ అభిమాన సంఘ అధ్యక్షులు కొండాజి సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలను వేసి నివాళులర్పించి రెండు తెలుగు రాష్ట్రాల్లో బలహీన వర్గాల కోసం పాటుపడిన పార్టీ తెలుగుదేశం అని ఎన్టీఆర్ తో పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో రెండుసార్లు ముఖ్యమంత్రిగా అభివృద్ధి చేసిన చంద్రబాబునాయుడు సేవలు మరువలేని అని అన్నారు తెలంగాణలో తెలుగుదేశం పార్టీ బలపడుతుందని కొండాజి సాయి ప్రసాద్ ఆశాభావం వ్యక్తం చేశారు.



# అంగరంగ వైభవంగా వీరభద్ర స్వామి కళ్యాణం





**కొల్చారం (ప్రజాజ్యోతి) మార్చి 29 :** కొల్చారంలో శ్రీ భద్రకాళి సమేత వీరభద్రేశ్వర స్వామి దేవాలయంలో ఎంతో ఘనంగా రెండు రోజుల పర్యంతం కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. మొదటి రోజు శనివారము గణపతి పూజ గౌరీ పూజ స్వస్తి పుణ్యాహవాచనము నవగ్రహారాధన సర్వతో భద్రమండలి లింగతోభద్ర మండలి వాస్తు మండ పారాధన స్వామివారి మూల విరాట్ విశేషంగా అభిషేకము రుద్రోహరము బియ్యం సుంకు కార్యక్రమాలు జరిగాయి. రెండవ రోజు ఆదివారము ఉదయము స్వామి వారి ప్రస్థానం, అగ్నిగుండములు శ్రీ భద్రకాళి సమేత వీరభద్రేశ్వర స్వామి వారి కళ్యాణము వీరశైవ ఆగమోక్త ప్రకారంగా నిర్వహించారు.

# సన్మానం



**బోథ్, మార్చి 29 (ప్రజా జ్యోతి):** అదిలాబాద్ జిల్లా బార్ అసోసియేషన్ సెక్రటరీగా ఇటీవల ఎన్నుకోబడ్డ కొర్రి రమణ నీ బోథ్ మండలంలోని కౌఠ బి గ్రామ ముదిరాజ్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముత్యం రాములు వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు ముత్యం రమణ ముత్యం భీముడు ముత్యం సురేష్ లంకట్ మహేష్ ముత్యం మహేష్ ఊరుమడ్ల నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# జనాభా ప్రాతిపదికన డి లిమిటేషన్ వద్దు

**బోథ్, మార్చి 29 (ప్రజా జ్యోతి):** జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ ప్రక్రియను చేపట్టవద్దని బోథ్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు షేక్ షాకీర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా షాకీర్ మాట్లాడుతూ జనాభా పరంగా ఉత్తరాది రాష్ట్రాలు లబ్ధి పొందే అవకాశం ఉందని తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలు జనాభా ప్రాతిపదికన తీసుకుంటే నష్టపోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్య వైద్యం అభివృద్ధి తదితర రంగాలను పరిగణలోకి తీసుకొని డీలిమిటేషన్ ప్రక్రియను చేపట్టాలని ఆదివారం డిమాండ్ చేశారు.



# రజక సంఘం నూతన కమిటీ ఎన్నిక



**బోథ్, మార్చి 29 (ప్రజా జ్యోతి):** బోథ్ రజక సంఘం నూతన కార్యవర్గం ఎన్నికైనట్లుగా రజక సంఘం ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగాఅధ్యక్ష ఉపాధ్యక్షులుగా కందుల గంగన్న మంచి కుంట లచ్చన్న కోశాధికారిగా మంచి కుంట సంతోష్ సంఘ సభ్యులు బండి నారాయణ లు ఎన్నికైనట్లుగా తెలిపారు.

# గ్రామీణ విద్యాభివృద్ధికి ఉల్లాస్ బాటలు

### ఏటీఎం సుభాష్ గౌడ్

**వెల్దుర్తి (ప్రజాజ్యోతి మార్చి 29 :** వెల్దుర్తి మండలంలోని గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఉల్లాస్ ఎడ్యుకేషన్ కార్యక్రమంలో భాగంగా, అక్షరాస్యత పెంపు, విద్యా అవగాహన విస్తరణ లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమం గ్రామస్థాయిలో మంచి స్పందనను సాధిస్తోంది. ఈ కార్యక్రమాన్ని ఏపిఎం సుభాష్ గౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో సమర్థవంతంగా నిర్వహించారు. గ్రామాల వారీగా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు, అవగాహన శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజల్లో చదువు పట్ల ఆసక్తిని పెంపొందించే దిశగా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా సీసీలు, వివోఏలు తదితర సిబ్బంది చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పెద్దలు, చదువు మానేసిన వారు కూడా ఉత్సాహంగా పాల్గొనడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం సుభాష్ గౌడ్ మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో అక్షరాస్యత శాతం పెంచే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని మరింత విస్తరించనున్నట్లు పేర్కొన్నారు.